

పారిశుధ్య పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్

నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో రోడ్లను ఆక్రమిస్తూ చేపట్టిన నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేని పక్షంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని తొలగించి వేస్తామని కమిషనర్ వై.ఓ నందన్ హెచ్చరించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం స్థానిక పొదలకూరు రోడ్డు, 28వ డివిజన్, 29వ డివిజన్ గాంధీనగర్ పార్కు ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు. డివిజన్ల పరిధిలో జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను పర్యవేక్షించారు. డ్రైన్ కాలువలలో మురుగునీటి ప్రవాహానికి అడ్డంకిగా ప్లాస్టిక్ కవర్లు, తదితర వ్యర్థాలు వేయకుండా స్థానిక ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

అర్జీలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వలు సమస్యలపై ప్రజలు అందిస్తున్న అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్ , డిఆర్వో ఉదయభాస్కర్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా సర్వే అధికారులు నాగశేఖర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో..

ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాధితుల నుంచి స్వీకరించిన ఫిర్యాదులపై పోలీసు అధికార యంత్రాంగం సుందరించి త్వరితగతిన వాటికి పరిష్కారం చూపించాలని పోలీసు అధికార యంత్రాంగానికి ఎస్‌పి జి.కృష్ణకాంత్ సూచన చేశారు. సోమవారం ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమంలో ఎస్‌పి హాజరై జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో..

నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహాల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేసి, విజయదశమి నాటికి బి, సి కేటగిరీల డబుల్ బెడ్ రూమ్ గృహాలను లబ్ధిదారులకు అందిస్తామని కమిషనర్ వై.ఓ నందన్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు. నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ కార్యక్రమంలో పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఇ రామ్మోహన్‌రావు, టౌన్ ప్లానింగ్ సిపి హిమబిందు, సెక్రటరి త్రిలక్ష్మి, మేనేజర్ రాజేశ్వరి ఉన్నారు.

మున్సిపల్ కార్మికులకు
'తల్లికి వందనం వర్తింపజేయాలి'

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు తల్లికి వందనం పథకం తో సహా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేసే విధంగా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరుతూ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే. పెంచల నరసయ్య, సిఐటియు నగర కార్యదర్శి జి. నాగేశ్వరరావు కార్మికుల పడుతున్న ఇబ్బందులను వివరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొండా ప్రసాద్, పి. సూర్యనారాయణ, శివాజీ, ఆర్. శ్రీనివాసులు, అశోక్, వజ్రమ్మ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో..

వినతిపత్రం అందజేస్తున్న విఆర్‌ఎలు

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -రాపూరులి

విఆర్‌ఎల సమస్యలను పరిష్కరించాలని పలువురు విఆర్‌ఎలు సోమవారం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. 2014 నుంచి నుంచి గ్రామ సేవకులకు వేతనాలు పెంచలేదని, ఇచ్చే వేతనం ఏ మూలకు సరిపోవడంలేదని తెలిపారు.. తెలంగాణలో వీఆర్ఏలకు పేస్కేలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. మన రాష్ట్రంలోనూ విఆర్‌ఎలకు పే స్కేల్ అమలు చేయాలని కోరారు.

మూడున్నర కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు : ఒడిశ్శా నుంచి గంజాయిని అక్రమంగా జిల్లాకు తీసుకొచ్చి విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను సంతపేట పోలీసులు అరెస్టు చేశారు. వారిని నుంచి రూ. 70 వేలు విలువ చేసే 3.5 కేజీ గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ జ.దశరథరామారావు తెలిపారు. సోమవారం సంతపేట పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలు మీడియాకు వెల్లడించారు. పక్కా సమాచారం మేరకు సంతపేట పోలీసులు రైల్వే స్టేషన్ ప్రాంతంలోని రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీరు కార్యాలయం సమీపంలో అనుమానాస్పదంలో తిరుగుతున్న బపి సాహూ, షేక్ మాభాషా, షేక్ రఫీ అను ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా అసలు వ్యవహారం బయటపడిందన్నారు. ఈ ముగ్గురు వ్యసనాలకు బానిసలై సులభంగా నగదు సంపాదించాలన్న ఆశతో ఒడిశ్శా నుంచి ఒక కేజీ గంజాయిని రూ. 5 నుంచి 6 వేలకు కొనుగోలు చేసి యువతకు అధిక రేటుకు విక్రయిస్తుండే వారన్నారు. నిందితులు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో వీరిని అదుపలోకి తీసుకున్నామన్నారు. నిందితులను అదుపులోకి తీసుకోవడంలో ప్రతిభను కనపరిచిన ఎస్ఐ బాలకృష్ణ, ఏఎస్ఐ జి.శ్రీహరి, హెడ్ కానిస్టేబుల్ వి.లావణ్యకుమార్, పోలీసు కానిస్టేబుల్స్ ఎస్కె అలా బక్షు, ఎస్.సురేంద్రబాబు, జి.గోపి, కె.వి. సుదర్శన్‌గౌడ్‌లను ఎస్‌పి అభినందించారన్నారు.

విద్యుత్ మీటర్ల మంజూరుకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు

30వ డివిజన్ ,వైఎస్ఆర్ నగర్ ఎరుకల వారి ఇళ్లకు కరెంట్ మీటర్లు మంజూరు చేయాలని , మల్లయ్య గుంట చిక్కు వెంట్రుకలు అమ్ముకుని జీవనం సాగిస్తున్న బండ వారి కుటుంబాలకు ట్యాంకర్ల ద్వారా మంచి నీరు సరఫరా చేయాలనికోరుతూ స్థానిక సిపిఎం శాఖ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కమిషనర్ వై ఓ నందన్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కట్ట సతీష్ మాట్లాడుతూ వైయస్సార్ నగర్ లోని చిత్తు కాగితాలు ఏరుకొని జీవనం సాగిస్తున్న ఎరుకుల వారి ఇండ్లకు కరెంటు మీటర్లు ఇప్పటివరకు ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. గడిచిన కొన్ని సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో నిరుపేదలు అనేక మంది నివాసం ఏర్పరచుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే వారి ఇండ్లకు కరెంటు మీటర్లు మంజూరు చేయాలన్నారు. శాఖ కార్యదర్శి కండె కోటేశ్వరరావు శాఖ సభ్యులు దశయ్యా స్థానికులు బుడ్డయ్య రమేష్ పెంచలయ్య ఆదిలక్ష్మి తిరుపతమ్మ భారతమ్మ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక 17వ డివిజన్ ప్రాంతంలోని సచివాలయం ఎదుట 'ప్రతి సోమవారం సచివాలయం ఎదుట సిపిఎం' అన్న కార్యక్రమంలో భాగంగా స్థానిక సిపిఎం శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక సిపిఎం శాఖ కార్యదర్శి నజీర్‌బాషా మాట్లాడుతూ గుళ్లపాలెం, ఆకుతోట, నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంతాలల్లో ఎక్కువ మంది నిరుపేదలు కొన్ని సంవత్సరాల నుంచి జీవనం సాగిస్తున్నారని, అయితే స్థానికంగా నెలకొనిఉన్న సమస్యలకు జిల్లా అధికార యంత్రాంగం పరిష్కారం చూపించడం లేదన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలకు సచివాలయ పరిధిలో కొన్నింటికి పరిష్కారం లభిస్తాయని వాటికి పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి- సైదాపురం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యా కమిటీ చైర్మన్ నీరజ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా.. లేదా అని ఆరా తీశారు. భోజనాన్ని మెనూ ప్రకారం కూరలను రుచి చూసి, సంతప్తి వ్యక్తం చెందారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రత గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులతో చర్చించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

డిపిఆర్ఓ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా ఎ శివశంకర్ రావు పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుతం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ గా ఇదే కార్యాలయం లో పనిచేస్తున్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న కే సదారావును విశాఖపట్నం డి ఐ పి ఆర్ ఓ గా బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేందుకు తన వంతు కషి చేస్తానని,జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వపరంగా సేవలను అందిస్తానని ఆయన తెలిపారు.

అన్నదాత సుఖీభవకు ఈకేవైసీ తప్పనిసరి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఈకేవైసీ చేయించుకున్న రైతులు మాత్రమే అన్నదాత సుఖీభవ పథ కానికి అర్హులని మండల వ్యవసాయాధికారి వివి శిరీష రాణి స్పష్టం చేశారు. ఈకేవైసిపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఎంఏఓ ఆదివారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా శిరీష రాణి ఇస్కపాలెం గ్రామంలో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం 2025 -26 ద్వారా లబ్ధి పొందాలంటే తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. ఆర్. టి.జి.ఎస్ వెలిడేషన్ తర్వాత 3800 రి కార్డ్స్ ఈకేవైసీ చేయించు కోవడానికి అర్హత పొందాయ ని ఆమె చెప్పారు. రైతులు తమ పరిధులలో రైతు సేవ కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్ర దిం చి తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని పేర్కొన్నారు. ఈకేవైసీ చేయించుకున్న రైతు మాత్రమే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధి పొం దడానికి అర్హుడన్నారు. ఈనెల 20వ తేదీ లోపల ఈకేవై సీ చేయించుకో వాలని ఆమె సూచించారు. అన్నదత సుఖీభవ మార్గదర్శకాల ప్రకారం ఒక రైతు కుటుంబా ని కి ఒకరికి మాత్రమే 20వేల రూపాయలు మూడు దఫా లుగా పీఎం కిసాన్ తో కలిపి జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి -నెల్లూరు

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను పూర్తి సంతృప్తి స్థాయిలో ప్రజలకు అందించాలనికలెక్టర్ ఒ. ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు .సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో పిజి ఆర్ఎస్ అర్జీలు, ఉపాధిహామీ, హౌసింగ్, పిఎం సూర్య ఘర్ యోజన పథకం, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, యోగాంధ్ర మొదల్కెన అంశాలపై సబ్‌కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో పరిష్కరిం చిన అర్జీలపై అర్జీదారుల నుంచి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. అర్జీల ఆడిటింగ్‌ను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. అదే విధంగా సంక్షేమ కార్యక్రమాలు పొందేటువంటి పౌరుల నుండి సచివాలయ సిబ్బంది ద్వారా తప్పనిసరిగా ప్రజాస్పందన తెలుసుకోవాలన్నారు. వ్యతిరేక స్పందన వచ్చినటువంటి కార్యక్రమాలపై సంబంధిత అధికారులు విశ్లేషణ చేయాలన్నారు.జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్వో ఉదయ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ నందన్, జడ్పీ ఇంచార్జి సీఈవో మోహన్ రావు, హౌసింగ్, డ్వామా పిడిలు వేణుగోపాల్, గంగా భవాని, విద్యుత్ ఎస్ఈ విజయన్ ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

సొంత మండలాలకు బదిలీ చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు

సచివాలయ ఉద్యోగులు తమ సొంత మండలాలకి బదిలీపై వెళ్లడానికి వీలు కల్పించాలని కోరుతూ సబ్ కలెక్టర్ శ్రీపూజకి వినతి పత్రం ఇచ్చారు.తాము కందుకూరు పురపాలక సంఘం పరిధిలో ఉన్నటువంటి వార్డు సచివాలయాలలో గత ఐదేళ్లుగా విధులు నిర్వహిసున్నామని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఒకే సచివాలయం లో 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సచివాలయ సిబ్బందిని తప్పనిసరిగా బదిలీ చేయుటకు మార్గదర్శకాలు జారిచేశారన్నారు. సొంత మండలాలకు బదిలీ కాకుండా ఇతర మండలాలకు బదిలీ చేయుటకు మార్గదర్శకాలు జారిచేశారు. ఈ నిర్ణయం వల్ల కందుకూరు పట్టణ ప్రాంతంలో పనిచేయుచున్న సిబ్బందికి ఇబ్బందులు కలుగుతాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. కందుకూరు పరిధిలో పని చేయుచున్న సిబ్బందిని మరొక మండల పరిధిలోకి బదిలీచేయడం వలన సుమారు 100 కిలోమీటర్ల దూరం ప్రయాణం చెయ్యాల్సిన పరిస్థితి వస్తుంది. చాలా తక్కువ జీతంతో ఉద్యోగాలు చేస్తున్న మాకు ఈ బదిలీల వలన చాలా ఆర్థిక , మానసిక ఆందోళన పరిస్థితులు ఎదురుకోనాల్సివస్తుంది. కావున మా యందు దయ ఉంచి మేము పనిచేస్తున్న కందుకూరు పరిధిలో ఉన్నటువంటి ఇతర సచివాలయాలకు అతర్గత బదిలీలు చేయవలసినదిగా కోరుతున్నాము. సదరు ఈ విషయాన్ని తమరు గౌరవ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభత్వానికి, డిపార్ట్మెంట్ వారికి తెలియజేయవలసినదిగా వినతి పత్రంలో కోరారు.

అవాస్తవాలు ప్రచురించొద్దు..

ప్రజాశక్తి-కందుకూరు

ఇంటర్ పరీక్షల్లో కందుకూరు శ్రీ వివేకా కాలేజీ కి సంబంధం లేని విషయాలను ఆపాదిస్తూ పత్రికల్లో అవాస్తవాలు రాయడాన్ని తాము ఖండిస్తున్నామని ఆక్స్‌ఫర్డ్ పాఠశాల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బెజవాడ నరేంద్రబాబు, శ్రీ వివేక కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు చెప్పారు.సోమవారం వారు నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. శ్రీ వివేక కళాశాలను ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించుకోవడానికి తాము ఇచ్చామన్నారు. పరీక్షల నిర్వహణ విషయంలో శ్రీ వివేక కళాశాలకు ఎలాంటి సంబంధం లేదు. అయితే వివేక కళాశాల లో పరీక్షలు రాసిన శ్రీ గాయత్రి విద్యా పరిషత్ కళాశాలకు చెందిన విద్యార్థుల ప్రశ్నాపత్రాలను ట్యాంపరింగ్ చేశారని ఆరోపణలతో తమ కళాశాల ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. పరీక్షల్లో విద్యార్థులకు తగ్గిన మార్కులను ఇంటర్మీడియట్ బోర్డు కలపటం జరిగింది. ట్యాంపరింగ్ జరిగిందా లేదా అనే విషయంపై విచారణ కొనసాగుతుంది. అధికారులు ఇంతవరకు వాస్తవాలు ఏమిటనేది ప్రకటించకపోయి నప్పటికీ తమకు ప్రత్యర్థిగా ఉన్న కళాశాల యాజమాన్యం పదేపదే పత్రికల్లో తమపై వార్తలు రాయిస్తున్నారని వారు ఆరోపించారు. . తమ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు కూడా శ్రీగాయత్రీ కళాశాలలో పరీక్షలు రాస్తున్నారని అక్కడ తమను టార్గెట్ చేస్తున్న విషయం వాస్తవం కాదని ప్రశ్నించారు. ఎనాడన్నా మేము అడిగామాఅన్నారు. విద్యార్థులకు మంచి చదువు చెప్పి ర్యాంకులు, మార్కులు తెప్పించడంలో పోటీ పడాలి కానీ ఇలాంటి వక్రమార్గాలను ఎంచుకోవడంలో పోటీపడటం మంచి పద్ధతి కాదని వారు హితవు పలికారు.

మాట్లాడుతున్న ఆక్స్‌ఫర్డ్ యాజమాన్యం

ప్రజలే ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తారు..

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు సెంట్రల్ జైల్లో మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డిని మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యలు సోమవారం ములాకత్తై ఆయనను పరామర్శించారు. అనంతరం పాత్రికేయులతో నారాయణస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో జగన్మోహన్ రెడ్డికి మద్దతు ఇచ్చే వారిపై అక్రమ కేసులు పెట్టి హింసించడం తప్ప మరో దృక్పథం లేదన్నారు. గోవర్ధన్ రెడ్డి పై రోజుకో కేసు పెడుతూ జైలు నుండి బయటకు రానివ్వకుండా చేయాలనుకోవడం దారుణం అన్నారు.

ఫేక్ కాల్స్‌పై అప్రమత్తం

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

నెల్లూరు నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన పన్నులను క్యూఆర్ కోడ్ ద్వారా సులభతరంగా చెల్లించవచ్చు అంటూ కొంతమంది ఆగంతకులు ఫేక్ కాల్స్ చేసి మోసగిస్తున్నట్లు తమ దష్టికి వచ్చిందని, ప్రజలు ఎవరు ఇలాంటి వాటిని నమ్మి చెల్లింపులు చేయవద్దని కమిషనర్ సూచించారు. ఈ మేరకు కమిషనర్ సోమవారం ఒక ప్రకటన చేశారు. ట్రేడ్ లైసెన్సు చెల్లింపుకు సంబంధించి ఇటీవల పొగతోటలోని ఒక ఆసుపత్రికి ఆగంతకులు ఫేక్ కాల్ చేసారని సులభతరంగా పన్నులు చెల్లించేందుకు తాము పంపుతున్న క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి చెల్లిం చవలసిందిగా కోరినారని ఆసుపత్రి నిర్వాహకులకు అనుమానం వచ్చి వారు తమ దష్టికి తీసుకువచ్చారని కమిషనర్ వివరించారు.

21నుంచి పాలీసెట్ కౌన్సెలింగ్

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 21 నుంచి పాలీసెట్ 2025 కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ షేక్ రియాజుద్దీన్ తెలిపారు. కందుకూరు ప్రభుత్వ కళాశాలలో ఈ సంవత్సరం నుంచి పాలిసెట్ కౌన్సిలింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ మేరకు 21వ తేదీ నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఆప్షన్స్ కోసం ఇక్కడ కౌన్సిలింగ్ సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఒంగోలు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో సర్టిఫికెట్లు వెరిఫికేషన్ కార్యక్రమం జరిగేది అన్నారు. ఈ సంవత్సరం వాటితో పాటు కందుకూరు గ్రామీణ ప్రాంత విద్యార్థులు, తల్లిదండ్రుల సౌకర్యార్థం కందుకూరు ప్రభుత్వ కళాశాలలో కూడా ఈ సంవత్సరం నుంచి కౌన్సిలింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సౌకర్యాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. కందుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశం తో పాటు రాష్ట్రంలో ఉన్నటువంటి 87 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం కొరకు పాలీసెట్ పరీక్ష ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థుల కోసం కౌన్సిలింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు.

లోకేష్‌తో ఎంఎల్‌ఎ 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు

విశాఖలో జూన్ 21న జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న "యోగాంధ్ర" కార్యక్రమం ఏర్పాట్లపై సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ సమక్షంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఇతర శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులతో కలిసి కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాధితుడికి న్యాయం చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

కందమూరు గ్రామంలో పొలం విషయంలో అన్నదమ్ములు మాట్లాడుకుంటున్న సమయంలో అన్నపై తమ్ముడు దాడికి పాల్పడటంతో ఎడమ కంటికి తీవ్రమైన గాయం అయిందని, చెన్నయ్‌లోని శంకర నేత్రాలయంలో చికిత్సలు పొందుతున్నాడని, ఈ ఘటనపై అధికారులు విచారణ చేపట్టి బాధితుడికి న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు విజ్ఞప్తి చేశారు.

అంకమ్మతల్లి విగ్రహం వివాదాస్పదం..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులోని అంకమ్మ తల్లి పాత విగ్రహ విషయం వివాదాస్పదంగా మారింది. పట్టణంలో శ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునర్ నిర్మాణం కోట్లాది రూపాయలతో ఇటీవల జరిగిన విషయం తెలిసిందే. నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతున్నాయి. ఆలయ నిర్మాణ సందర్భంగా గతంలో ఉన్న పాత విగ్రహాన్ని పూజలకు పనికిరాదని నిర్ణయించి కొత్త విగ్రహాన్ని దేవాలయంలో ప్రతిష్ఠించారు. అయితే పాత విగ్రహాన్ని అప్పట్లోనే నిమజ్జనం చేయాలని చెప్పారు. అయితే పాత విగ్రహాన్ని నిమజ్జనం చేయకుండా ఆలయ ప్రాంగణంలోనే ఉంచారు. దీనిపై పలు విమర్శలు వచ్చాయి. సోమవారం గ్రామ దేవతల వారసత్వ ధర్మకర్త హొదాలో దివి లింగయ్య నాయుడు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. పాతవి గ్రహాన్ని దేవాలయ ఆవరణలో ప్రతిష్టించాలని కొందరు చర్చ పెట్టారు. దీంతో పాత విగ్రహ విషయం వివాదాస్పదంగా మారింది. అంకమ్మ తల్లి తిరుణాలను కూడా చేయాలని సమావేశంలో చర్చించారు. పాత విగ్రహ విషయంలో ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత తిరునాల చేద్దామని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దష్టికి తీసుకువెళ్లి ఆయన చెప్పిన ప్రకారం పాత విగ్రహాన్ని ఏం చేయాలో చూద్దామని కొందరు అనగా మరికొందరు దేవాలయ ప్రాంగణంలోనే ప్రతిష్టించాలని అనడం వివాదాస్పదమయింది. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి వేలాముల నిర్వహించగా తిరునాల జరిగే వరకు ఆపాలని కొందరు అంటుండగా దేవాలయ ఆచార వ్యక్తుల మాత్రం తిరణాలకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం అడ్డంకాదులే అని అనడం విశేషం.

'తల్లికి వందనం'లో బడుగు వర్గాలకు అన్యాయం చేయడం తగదు..

ప్రజాశక్తి-కావలి : తల్లికి వందనం పథకంలో బడుగు వర్గాలకు అన్యాయం చేయడం తగదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎన్ మల్లి పేర్కొన్నారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఆర్‌డిఒకు వినతిపత్రం ఇచ్చారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఏఓ తెలిపారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్‌డిఒకి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్తానని ఏఓ తెలిపారు. ప్రతి ఒక్కరికీ తల్లికి వందనం వర్తింపజేయాలని సచివాలయ ఉద్యోగులు సరిగా పరిశీలన చేయకుండా ఉండడం వల్ల కొందరికి తల్లికి వందనం రావడం లేదని వాటిని పరిశీలించాలని బడుగు వర్గాల పిల్లలందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీనివాసులు, చౌటూరి జనార్దన్, జిడ్డా వాసు, జరుగుమల్లి విజయరత్నం, కోటయ్య, సిహెచ్ గిరి, నారుభోయిన లక్ష్మి నర్స్ పాల్గొన్నారు.

ఈ-కెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని రైతులు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన వారు ఈ కెవైసి చేయించుకోవాలని సోమవారం నూతనంగా జాయిన్ అయిన మండల వ్యవసాయ అధికారి ఎం. సురేష్ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ మండలంలోని అన్నదాత సుఖీభవ 2025- 26కు గాను 9660 రికార్డులు అన్నదాత సుఖీభవ మార్గదర్శకాలను అనుసరించి అన్నదాత సుఖీభవ పోర్టల్లో ప్రతి సర్వే నెంబర్ వెరిఫై చేసి సబ్మిట్ చేశారు. ఆర్‌టిజిఎస్ వాలిడేషన్ తర్వాత వారి కార్డ్ సంబంధ అనుసరించి అర్హత గల 4586 రైతుల రికార్డ్ మాత్రమే ఈకెవైసి చేయడం జరిగింది. ఈకెవైసి అర్హత కలిగిన రైతులు మాత్రమే తప్పనిసరి సంబంధిత రైతు సేవా కేంద్రాలలో అన్నదాత సుఖీభవ పోర్టల్ నందు ఈ కెవైసి చేయించు కోవాలని తెలియజేశారు. అర్హులైన రైతులు ఎవి సి సి ల ద్వారా ఈ కెవైసి చేయించు కోవాలని తెలిపారు. అనర్హుల జాబితాను తొందరలో అనర్హతకు గల కారణాలను త్వరలో తెలియజేస్తామని తెలిపారు.

తహశీల్దారును కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట నూతన తహశీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కె.అనిల్ కుమార్‌ను సోమవారం టిడిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. వారిలో మండల టిడిపి అధ్యక్షులు అబ్బూరి రమేష్ నాయుడు, కాటంరెడ్డి నరసింహారెడ్డి, మండల ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి, ఏఎస్పేట సర్పంచ్ భర్త జిలాని భాషా, మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ భాషా, మాజీ ఎంపిటిసి షేక్ షబ్బీర్ భాషా, ఎండి షకీల్ అహ్మద్, పందిపాడు సర్పంచ్ అల్లంపాటి సుబ్బారెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు దామెర హజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అలఘనాథుని కళ్యాణం

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని పురాతన ఆలయమైన శ్రీదేవి, భూదేవి సమేత అలఘునాథస్వామి ఆలయంలో శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవదేవేరుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కొలువుదీర్చారు. అర్చకుల వేద మంత్రాలతో కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

'ఉపాధి'ని అమలు చేయాలి

ప్రజాశక్తి బిట్రగుంట : కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలు చేస్తున్న జాతీయ ఉపాధి పనులను కల్పించాలని అమలు చేయాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి.మాల్యాద్రి పేర్కొన్నారు. ఈ మేరకు ఎంపిడిఓ సుబ్రహ్మణ్యంకు సోమవారం వినతి పత్రాన్ని అందజేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం శాఖ సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి, మండల సిఐటి ఉపాధ్యక్షుడు ఎస్.కె అన్వర్ భాష, భవన నిర్మాణ శాఖ కార్మిక నాయకులు బాదుల్లా, సిపిఎం పార్టీ విశ్వనాథరావుపేట శాఖ కార్యదర్శి రామయ్య, కడనూతల శాఖ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

అంబటి నటరాజ్‌కు సత్కారం

ప్రజాశక్తి-కావలి : 161సార్లు రక్తదానకర్త, రాష్ట్రపతి బంగారు పతక గ్రహీత, తెలంగాణ రాష్ట్ర మహబూబ్ నగర్ జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ అంబటి నటరాజ్ ను కావలి రెడ్ క్రాస్ భవనంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్, కావలి రెడ్‌క్రాస్ అధ్యక్షులు, ఆర్‌డిఒ ఎం.సన్నీ వంశీకృష్ణ డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ బ్రిజిత, జిల్లా రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి, కావలి రెడ్‌క్రాస్ వైస్‌చైర్మన్ కె.హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదన రావు, పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్న కుమార్, యన్.ప్రణీత్, గొట్టిపాటి మనోరమ, ఓరుగంటి వెంకటేశ్వర్లు, సభ్యులు డాక్టర్ టి.రమ్య, ఎం.జమున తదితరులు పాల్గొన్నారు.

'అన్నదాత సుఖీభవ' వెరిఫికేషన్ తప్పనిసరి

ప్రజాశక్తి-కోవూరు : అన్నదాత సుఖీభవ, 2025- 26 కు గాను కోవూరు మండలం నుంచి 4852 రికార్డులు అన్నదాత సుఖీభవ మార్గదర్శకాలను అనుసరించి అన్నదాత సుఖీభవ పోర్టల్ నందు ప్రతి సర్వే నెంబరు వెరిఫై చేసి సబ్మిట్ చేయడం జరుగుతుందని ఎడి జి.అనిత తెలిపారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం రైతులకు పలుసూచనలు చేశారు.

లోకోస్ యాప్ మరింత వేగవంతం

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలంలోని అన్ని పొదుపు గ్రూపులకు సంబంధించి సభ్యుల వివరాలు లోకోస్ యాప్లో నూరుశాతం నమోదు చేసేలా సీసీలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎపిఎం సుబ్బరాజు అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయంలో సోమవారం వెలుగు సీసీలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను ఎంతసేపటికీ వ్యాపారాలే కాకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పద్ధతులపై వారిలో అవగాహన కల్పించి స్వయం ఉపాధిని మరింత పెంచుకునేలా దృష్టి పెట్టాలన్నారు. ప్రతి సీసీ వారివారి పరిధిలో ఉన్న పొదుపు గ్రూపుల్లో సభ్యులంతా తప్పనిసరిగా అక్షరాస్యులుగా ఉండేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. పొదుపు గ్రూపులు క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకుని రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజశేఖర్, రాము, శోభ, చైతన్యబాబు, పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి -ఉదయగిరి : ఐసిడిఎస్ ప్రాజెక్టు చేరుకున్న 208 అంగన్‌వాడీ పిపి -1, పి పి -2 పుస్తకాలను పంపిణీ చేసినట్లు సిడిపిఒ ఎన్ సునీత తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సిడిపిఒ ఎన్ సునీత మాట్లాడుతూ సూపర్వైజర్ షానుతో కలిసి సీతారాంపురం ఉదయగిరి మండలాల అంగన్వాడీ కేంద్రాలకు కార్యాలయంలో తెలుగు ఇంగ్లీష్ మాథ్స్ యాక్టివిటీస్ తో పాటు నవచేతన, కథలు వంటి పుస్తకాలను సిబ్బంది అందజేశామన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు చదువుతోపాటు ఆటలు పాటలు నిర్వహించాలన్నారు. మంగళవారం దుత్తలూరు వరికుంటపాడు మండలాలకు పంపిణీ జరుగుతుందన్నారు.

ఇరిగేషన్ సమస్యలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి కోవూరు : మండలంలోని పలుప్రాంతాల్లో పలు చోట్ల ఉన్నాయని, వాటి పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలంటా పెన్నా జిల్లా ఆయకట్టు రైడన్ జెట్టి రాజోపాలెడ్డి, పలు రైతులు సోమవారం తహశీల్దార్ సీహెచ్ సుబ్బయ్యకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రధానంగా పాటూరీరు గంగవరం కోవూరు, తదితర ప్రాంతాల్లో పలు చోట్ల దేవల గుంటలు సైతం ఇరిగేషన్ స్రవను ఇగ్రమించి ఉన్నారని, తొలగించేలా ప్రత్యేకదృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మీనరెడ్డి శధార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పార్కింగ్ స్థలం వేలం

ప్రజాశక్తి-విడవలూరు : ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పంచాయతీకి సంబంధించి వేలంపాట ఇన్‌ఛార్జి కార్యదర్శి సుమంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వేలంపాట నెల్లూరు అంకయ్య వాహనాల పార్కింగ్‌కు సంబంధించి రూ.16,500లకు పాడారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఇవో మాట్లాడుతూ, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నియమనిబంధనలతో పాటించాలని వివరించి తెలిపారు.

ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-వరికుంటపాడు : వరికుంటపాడు ఎంపిడిఒగా కె.శ్రీనివాసులు రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒగా బాధ్యతలు చేపడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వరికుంటపాడు ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు.

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలి

మర్రిపాడులో..

అనంతసాగరంలో

ఉదయగిరిలో..

ప్రజాశక్తి మర్రిపాడు

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని విఆర్‌ఎల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు, గడి ఓబులేసు, నానాజి ఇన్‌ఛార్జి తహశీల్దార్ అనీల్ కుమార్ యాదవ్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజలకు సేవలు అందిస్తున్న జీతభత్యాలు పెరగడం లేదని, రూ.10,500 నెల జీతంతో ఎలా బతకాలని ప్రశ్నించారు. పిల్లల చదువులు, వైద్యం, కుటుంబ నిర్వహణ భారం పెరిగిందని పేర్కొన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. సిఎంలు మారుతున్నా విఆర్‌ఎ కష్టాలు, సమస్యలు తీర్చేవారు లేరన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేతనాలు పెరుగుతా యని, పదోన్నతులు అమలు చేస్తారని ఆశించారు. కానీ ఏడాది పాలనలో వి ఆర్‌ఏ సమస్యలు పరిష్కరించలేదన్నారు. సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ జయవర్ధన్‌కు గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన గ్రామ రెవెన్యూ సహాయకులకు విఆర్‌ఒలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 26న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాలు గ్రామ రెవిన్యూ సహాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. విఆర్‌ఎల సంఘం మండల నాయకులు రామయ్య, నరసింహ, చిన్నయ్య, సుధాకర్, సిఐటియు నాయకులు వెంకటేష్ తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : గ్రామ రెవెన్యూ సహాయకులకు సమస్యలను తక్షణమే పరిష్కారంకు తమవంతు సహాయ సహకారాలు అమలు చేయాలని గ్రామ సహాయక సంఘ అధ్యక్షులు దుర్గయ్య తహశీల్దార్ రామ్మోహన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సోమవారం దుర్గయ్య సంఘ సభ్యులతో కలిసి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసి ఆయన సమస్యలను గూర్చి మాట్లాడారు. కార్యక్రమంలో విఆర్‌ఎలు పాల్గొన్నారు.

'సిందూరం' ప్రయోగం అపూర్వం

- పుస్తక పరిచయం, ఆవిష్కరణ సభలో వక్తలు

పుస్తకావిష్కరణ చేస్తున్న సభ్యులు

ప్రజాశక్తి-కావలి

సిందూరం గొప్ప సాహసం అని, కార్ల్ మార్క్స్ "పెట్టుబడి"ని సులభంగా అర్థమయ్యేలా కవితాత్మకంగా తెలియజేప్పడమే రచయితల భావన అని, వారి కవితాస్ఫూర్తితో గతంలో "పెట్టుబడి"ని చదివి అసలు అర్థం చేసుకోలేని పామర జనానికి కవిత్వ ప్రయోగంతో కొంతైనా అర్థమయ్యేలా రచయిత దంపతులు చేసిన 'సిందూరం' ప్రయోగం అపూర్వమని వక్తలు పేర్కొన్నారు. కావలి పట్టణంలోని కలి నర్సింగ్ హోమ్‌లో ఆదివారం రాత్రి కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రచయితలు ఉన్నం.వెంకటేశ్వర్లు - ఉషా దంపతులు రచించిన 'సిందూరం' పుస్తకాన్ని ప్రముఖ వైద్యులు, కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. వక్తలు వి.చెంచయ్య, ఎస్.సుబ్బలత, బి.శ్రీదేవి, టి.పోతురాజు మాట్లాడుతూ కార్ల్ మార్క్స్ 'దాస్ క్యాపిటల్' గ్రంథాన్ని కవిత్వ రూపంలో రాయడం అనేది ఒక "సాహసోపేతమైన చర్య" అని రచయితలను అభినందించారు. 'సిందూరం' పుస్తకం మానవ పరిణామ క్రమంలో ధనిక, పేద వర్గాలు ఏ విధంగా ఉత్పన్నమైనాయో, శ్రమ దోపిడీ ఏ విధంగా కొనసాగుతుందో తదితర అంశాలన్నింటి నీ క్లుప్తంగా పద్యరూపంలో ముద్రించబడినదిగా తెలియజేశారు. కావున ఈ పుస్తకాన్ని ప్రజలకు అవగాహన నిమిత్తం జిల్లా వ్యాప్తంగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కావలి పట్టణ జెవివి ఉపాధ్యక్షులు, రెడ్‌క్రాస్ బాధ్యులు కె.హరినారపరెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో కావలి పట్టణ జె.వి.వి.సెక్రటరీ గడిరెడ్డి, హరినాథ్, కోశాధికారి టి.సుబ్రహ్మణ్యం, జెవివి జిల్లా కార్యవర్గ సభ్యులు జి.కళ్యాణి, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కిలారి.వెంకటేశ్వర్లు, యు.టి.ఎఫ్. సీనియర్ నాయకులు పొన్నగంటి. మాధవ, అశోక్, జె.వి.వి. సంయుక్త కార్యదర్శులు శ్రీకర్ల.వెంకయ్య, సి.కల్లయ్య, ఉపాధ్యక్షులు కె.నారాయణ, మీకోసం స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకులు దిలీప్‌కుమార్, బాబ్జీ, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, తదితరులున్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి : సిపిఎం

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నెంబర్ 30 ప్రకారం పట్టణంలో ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి 150 గజాల స్థలం క్రమబద్ధీకరించాలని, ఇల్లు లేని నిరుపేదలకు 2 సెంట్లు ఇంటి స్థలం, కాలనీ నిర్మాణాలకు రూ.5లక్షల ఇవ్వాలని సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో పేదలు ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఆర్‌డిఒ వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కత్తి శ్రీనివాసులు, సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం. 30 తీసుకొచ్చి ఆరు నెలలు అవుతున్నప్పటికీ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్ట లేదన్నారు. ప్రభుత్వ స్థలాలలో 25 నుండి 30 సంవత్సరాలకు పైబడి వైకుంఠపురం, చెరువుకట్ట సంఘం, వెంగళరావు నగర్, తుఫాన్ నగర్ మరికొన్ని ప్రాంతాలలో పేదలు నివాసం ఉంటున్నారని ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఒక జిఒ వస్తుందని, ఆ జిఒలు పేదలకు ఉపయోగపడటం లేదన్నారు. రాజకీయ పలుకుబడి కలిగిన రియల్ ఎస్టేట్ డబ్బులు ఉన్న వారికి ఉపయోగపడుతున్నాయి తప్ప పేదలకు ఉపయోగపడటం లేదని, అందుకు నిదర్శనం ఈ పట్టణంలో నివసించే పేదలేనన్నారు. అర్హులైన పేదలందరికీ రెండు సెంట్లు స్థలం ఇస్తామని ప్రభుత్వం చెప్పిందని ఇప్పటి వరకు ఇంటి స్థలాలు పేదలకు ఇవ్వలేదన్నారు. అంతేకాకుండా జగనన్న ఇళ్ల నిర్మాణాలు ఆగి ఉన్నాయని, ఆ నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి పేదలకు ఇవ్వాలన్నారు. రకరకాల సాకులతో అపార్ట్మెంట్, టిడ్కో ఇల్లు ఇంకా ఇవ్వాల్సి ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు పేదల నివాసం ఉంటున్న ప్రాంతాల్లో 150 గజాల స్థలం క్రమబద్ధీకరిం చాలని అర్హులైన పేదలందరికీ రెండు సెంట్లు ఇంటి స్థలాన్ని ఇచ్చి గృహాలకు ఐదు లక్షలు వంతున రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు, స్థల క్రమబద్ధీకరణ, నిలిచిన జగనన్న ఇల్లు, టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని అలా జరగని ఎడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి తిరుపాలు, వై.కృష్ణమోహన్ బి.కృష్ణయ్య, మేడ వెంకటేశ్వర్లు స్థానిక నాయకులు ఎం.రమణయ్య, బంగారయ్య, బి.రమణయ్య వి.బాబురావు మహిళా నాయకులు ఎం.శైలజ, మల్లీశ్వరితో తదితరులు పాల్గొన్నారు.

పీజీ కాలేజీలో 'యోగాంధ్ర'

ప్రజాశక్తి-కావలి : విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజ్ కావలి క్యాంపస్ లో ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలోకి యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అల్లం శ్రీనివాస్‌రావు, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సునీత పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆచార్య అల్లం శ్రీనివాస్ రావు, ప్రిన్సిపల్ ఆచార్య చిలుమూరి శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ స్వర్ణలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్.ఎం.సుశీల నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొని విజయవంతం చేశారు.

అర్హులకు పట్టాలు మంజూరు చేయండి



ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలో సీజెఎఫ్ఎస్ లో సభ్యులుగా బలహీన వర్గాలకు చెందిన 100 కుటుంబాల వారికి పట్టాలు మంజూరు చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఆత్మకూరు ఆర్‌డిఒ పావనికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018లో రాష్ట్ర ప్రభుత్వం సిజెఎఫ్ఎస్‌ను రద్దు చేసి వ్యక్తిగత పట్టాలను మంజూరు చేస్తామని పేద రైతులకు హామీ ఇచ్చిందని, అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా రైతులకు పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఇటీవల రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిరుపయోగంగా ఉన్న నీటి వనరులకు చెందిన భూమలలో ఇళ్లు నిర్మించుకున్నప్పటికీ, వ్యవసాయం చేసుకున్నప్పటికీ వారిని గుర్తించి వారికి పట్టాలను మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారన్నారు. మంత్రి ఆనం సూచనల మేరకు భూములను అనుభవిస్తున్న వారి పేర్లను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలని వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య, ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరు రైతు సంఘం కార్యదర్శి లక్కు. కృష్ణ ప్రసాద్, సిజెఎఫ్ఎస్ సంస్థ సభ్యులు హాజరత్తమ్మ పెంచలయ్య, కొండా వెంకటేశ్వర్లు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టండి..

- ఆర్‌డిఒకు విద్యార్థుల తల్లిదండ్రులు వినతి

ప్రజాశక్తి-కావలి

ప్రయివేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, విద్యాహక్కు చట్టం అమలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం గ్రీవెన్స్ డేలో కావలి ఆర్‌డిఒ ఎం.సన్నీ వంశీకృష్ణకు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రయివేటు విద్యాసంస్థల రకరకాల దోపిడిని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకపోవడాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్‌డిఒకు తెలియజేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మీడియాతో మాట్లాడుతూ తక్షణమే ప్రయివేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని నియంత్రించాలని, విద్యార్థుల తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యం స్థానిక విద్యాశాఖ అధికారులతో కూడిన గవర్నింగ్ బాడీ మాత్రమే ఫీజులను ఖరారు చేయాలని, అలా ఖరారు చేసిన ఫీజులను ఆయా స్కూల్లో డిస్‌ప్లేలో పెట్టాలన్నారు. ఇలా ప్రభుత్వ నిబంధనలో ఉండగా ఎక్కడ అమలు కావడం లేదన్నారు. పేదలకు 25 శాతం సీట్లు ఇవ్వాలని ఉన్న అమలు కావడం లేదన్నారు. విలేకరులకు మరికొంత మందికి ఫీజు రాయితీ ఇవ్వాల్సి ఉన్నా, అది అమలు జరగడం లేదన్నారు. తక్షణమే ప్రయివేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, ఫీజుల దోపిడి నరికట్టాలని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్‌డిఒకు వినతిపత్రం ఇచ్చిన వారిలో కె.మహేంద్ర, జి.కాలేషా, సురేష్, తిరుపతి స్వాములు, పిడిఎస్‌యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కరవది భాస్కర్ ఉన్నారు.

అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అందాలి

ప్రజాశక్తి-మర్రిపాడు : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అంగన్‌వాడీలకు అమలు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు లక్ష్మి ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ అనీల్ కుమార్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కీమ్ వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని జిఒ ఇచ్చినా హామీ ప్రకారం అంగన్‌వాడీలకు తల్లికి వందనం, అందలేదన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు కుటుంబ సభ్యులకు అందలేదన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, అంగన్‌వాడీ వర్కర్లు శాంతకుమారి, చంద్రకళ పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

వెంగల్ రావు నగర్‌లో ఉన్న శ్రీ పొట్టి శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు స్థానిక టిడిపి నాయకులు శానం హరి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బుక్స్ యూనిఫామ్ తో పాటు కావాల్సిన వస్తువులను అందిస్తుందని తెలిపారు. ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి సహాయ సహకారాలతో పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామని శానం హరి అన్నారు.

చికెన్ వ్యర్థాల లారీ అడ్డగింత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మండలంలో చికెన్ వ్యర్థాలను తరలిస్తున్న ఓ వాహనాన్ని జనసేన పార్టీ నాయకులు సోమవారం పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ గతంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆర్‌డిఒకు వినతిపత్రం సమర్పించామని, ఆర్‌డిఒ తగినచర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బండి అనిల్ రాయల్, డబ్బుకొట్టు నాగరాజు యాదవ్, మదన్ కుమార్ యాదవ్, తోట భాస్కరయ్య రాఘవేంద్ర, పాతపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

21నుండి పాలిటెక్నిక్ ప్రవేశాలకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-కావలి : పాలిటెక్నిక్ ప్రవేశాలకు సంబం ధించి 2025-26 విద్యాసంవత్సరానికి షెడ్యూల్ ను విడుదల చేశారని కావలి (రుద్రకోట) గవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సుశీల్ కుమార్ ప్రియ తెలియజేశారు. ఈ మేరకు వివరాలను అందిస్తూ జూన్ 20వ తేదీ శుక్రవారం నుండి జూన్ 27 వ తేదీ శుక్రవారం వరకు 8 రోజుల పాటు విద్యార్థులు అన్‌లైన్ ప్రాసెసింగ్ కోసం ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ధృవపత్రాల పరశీలనను జూన్ 21 శనివారం నుండి జూన్ 28 శనివారం వరకు 8 రోజులు పాటు చేపట్టనున్నామని పేర్కొన్నారు. ఆప్షన్ల నమోదు కోసం జూన్ 25వ తేదీన నుండి జూన్ 30 తేదీ వరకు సమయం కేటాయించామని, ఆప్షన్లలో మార్పునకు జూలై 1వతేదీ నిర్ధేశించామన్నారు.

సమాధులు ధ్వంసం చేశారని నిరసన

నిరసన చేస్తున్న బాధితులు

ప్రజాశక్తి-ఉదయగిరి

70 ఏళ్ల పూర్వీకుల సమాధులను ధ్వంసం చేశారంటూ కోటాయపల్లి బాధితులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మండల పరిధిలోని ఆర్లపడియా పంచాయతీ కోటాయపల్లిలో గత ప్రభుత్వం తహశీల్దార్ సర్వేయర్ విఆర్‌ఒలు చేసిన భూకబ్జాలు, రికార్డుల దిద్దుబాటు తదితర అంశాలపై బాధితులు వాస్తవాలను లిఖితపూర్వకంగా తాహశీల్దార్ రామ్మోహన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన భూ బాధితులు తహశీల్దార్ కార్యాలయాని ముట్టడించి దేవస్థానం ర్యాలీ చేపట్టి గత ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాదార్ పాస్ పుస్తకాలను పూర్తిగా అవినీతితో ఇచ్చారని వాటిని అంగీకరించడం లేదని దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో తప్పిదాలు చేసిన తహశీల్దార్‌కు విఆర్‌ఒ, సర్వేయర్‌పై జరిగిన భూ కబ్జా అక్రమాలపై అర్జీలు ఇచ్చామని ఆయన కూడా వారికి వత్తాసు పలుకుతూ పట్టించుకోలేదన్నారు. అప్పటినుండి ఎన్నిసార్లు రెవెన్యూ అధికారులకు సమస్యను విన్నవించిన స్పందించకపోవడంతో తప్పని పరిస్థితిలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి నారా లోకేష్‌కు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు జిల్లా అధికారులకు తెలిసేందుకు గత వారం నుండి నియోజకవర్గంలో పర్యటిస్తూ సోమవారం గ్రీన్ వెన్స్ డే సందర్భంగా ఈ ర్యాలీగా వచ్చి తమ సమస్యను తహశీల్దార్‌కు విన్నవించుకున్నారు.

నిబంధనలకు అనుగుణంగా కమిటీలు

ప్రజాశక్తి-కోవూరు

టిడిపి నిబంధనలకు అనుగుణంగా వార్డు, గ్రామ, మండల కమిటీలను ప్రకటిస్తామని కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం నియమించిన పరిశీలకులతో సోమవారం నగరంలోని విపిఆర్ నివాసంలో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పార్టీ విధి విధానాలపై చర్చించారు. కమిటీలను ప్రకటించే విషయంలో అనుసరించాల్సిన విధివిధానాలు, ఇతర అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం టౌన్ పరిశీలకులు మామిడాల మధు, బుచ్చిరూరల్ పరిశీలకులు మీదూరి ప్రశాంత్ కుమార్, కోవూరు మండల పరిశీలకులు దామవరపు సుబ్బారావు, కొడవలూరు మండల పరిశీలకులు కువ్వారపు బాలాజీ, విడవలూరు మండల పరిశీలకులు దర్శి హరికృష్ణ, ఇందుకూరుపేట మండల పరిశీలకులు కాకర్ల తిరుమల రావు, నియోజకవర్గ ముఖ్య నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, వీరేంద్ర నాయుడు, వింజం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు తహశీల్దారుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పద్మజాకుమారిని ఆత్మకూరు మండల టిడిపి అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, నాయకులతో కలసి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారా నికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ ఆత్మకూరు రూరల్ ఉపాధ్యక్షులు పేరునాటి మాల్యాద్రి, బండారుపల్లి సర్పంచ్ ఇప్పగుంట పెంచలనాయుడు, రూరల్ నాయకులు మద్దినేని నారాయణ తదితరులు ఉన్నారు.

ఖాదర్‌బాషా ఆకస్మిక మృతిపై విచారం

ప్రజాశక్తి-కావలి : తెలుగుదేశం పార్టీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షేక్.ఖాదర్ బాషా (ఇట్టు) ఆకస్మిక మరణం విచారకరమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ప్రకటనలో తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఖాదర్ బాషా ఆకస్మిక మృతి చెందారన్న వార్త విని దిగ్భ్రాంతికి గురయ్యానన్నారు. కావలి జెండా చెట్టు దర్గా ప్రెసిడెంట్‌గా ఖాదర్‌బాషా మూడుసార్లు సేవలను అందించారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

స్థానిక ఎఎస్‌పేట సచివాలయంలో గ్రామ మహిళా సర్పంచ్ షేక్. తాజున్నిస మేడం గారి ఆధ్వర్యంలో తల్లికి వందనం పథకం సిఎం చంద్రబాబు విడుదల చేసిన సందర్భంగా ఆయన చిత్రపటానికి టిడిపి మండల అధ్యక్షులు అబ్బూరి రమేష్ నాయుడు అధ్యక్షతన సీఎం సార్ కి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల టిడిపి నాయకులు కాటంరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష రాజకీయ నేతలు మాట్లాడుతూ నానా విధాలుగా సిఎం చంద్రబాబును బ్యాడ్ కామెంట్లు చేస్తూ వేధించారన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌పేట టిడిపి నాయకులు షేక్ జిలాని భాషా, మాజీ ఎంపిటిసి సభ్యులు షబ్బీర్ భాషా, మండల ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఖాదర్ భాషా, పందిపాడు సర్పంచ్ అల్లంపాటి సుబ్బారెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు దామెర హజరత్తయ్య, రాజవోలు సర్పంచ్ నరసయ్య, నాయకులు మదనయ్య, షకీల్, చేనేత కార్మికులు జల్లి.ప్రసాద్, కన్నయ్య, అన్నెం.రమణయ్య, తల్లికి వందనం లబ్ధిదారులు వారి పిల్లలు పాల్గొన్నారు.

సచివాలయ నిర్మాణానికి హామీ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : తమ గ్రామంలో సచివాలయం కావాలంటూ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకుపోగా నూతన సచివాలయాన్ని నిర్మిస్తానని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి హామీ ఇచ్చారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ 20వ వార్డు పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో సోమవారం 10 లక్షల రూపాయల నుడా నిధులతో నిర్మిస్తున్న డ్రెయినేజీ కాలువల శంకుస్థాపనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా, కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్ శ్రీదేవి, గౌరవ అధ్యక్షులు టంగుటూరు మల్లారెడ్డి, టిడిపి నాయకులు యర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం నాయుడు, బత్తల హరికృష్ణ, మోర్ల మురళి, గ్రామ నాయకులు పెంచలయ్య పాల్గొన్నారు.

'ఉపాధి'పై అవగాహన ర్యాలీ

దేవరపాలెంలో ర్యాలీనిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండలం దేవరపాలెం గ్రామపంచాయతీలో 17వ విడత సామాజిక తనిఖీలో భాగంగా ఉపాధి హామీ పథకంలోని శ్రామికు లకు, గ్రామస్తులకు ఉపాధి హామీ చట్టం, పథకం, సామాజిక తనిఖీ ప్రక్రియ గురించి పిఆర్‌ఎ మ్యాప్ ద్వారా ర్యాలీతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ-ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఇంద్రసేనారెడ్డి, ఉపాధి హామీ పథకం శ్రామికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

Before The IV Addl. Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 744 / 2024

1. Meka Gurathnamma
2. Meka Nandini
3. Meka Bhargavi
(2nd and 3rd Claimants being minors, Rep. by their mother Meka Gurathnamma) - Claimants

Versus

1. M.Mohan Kumar
and 2 others - Respondents

Notice

To,
R3. Banti Kumar Singh,
S/o **Rangbahadur Singh,** Driver of the Lorry Temporary Reg. No.0824-AP-9882BE, Residing at Mongalkote, Purba Burdwan - 713147.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే19-06-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎస్.నరసింహమూర్తి, బి.కాం., బి.ఎల్.,
ఎస్.శ్రీధర్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

In the Court of the Principal Junior Civil Judge : Nellore
O.S.No. 1106 / 2022

M/s. Andhra Pragathi Grameena Bank, (Erstwhile Pinakini Grameena Bank) Rep.by its Branch Manager, Ramachandrapuram Branch, Nellore. - Plaintiff

Vs

Shaik Razia - Defendant

Notice

To,
Shaik Razia, W/o **Sk. Rafi,** resident of Door No.15-7-103, Rebalavari Street, Stonehousepet, Nellore.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే25-06-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.రామమోహన్, బి.కాం., బి.ఎల్.,
ఐ.ఎమ్.రామలక్ష్మీ, బి.కాం., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

In the Court of the Principal Junior Civil Judge : Nellore
O.S.No. 1298 / 2021

Duvvuru Nirmalamma - Plaintiff

Vs

Vakati Dilip Reddy - Defendant

Notice

To,
Vakati Dilip Reddy, S/o **Rama Subba Reddy,** D.No.26-16-347, Hemasai Enclaves, Plot No.302, Gomathi Nagar, Nellore Town, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి ప్రామిసరి నోటు బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే20-06-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎస్.గంగిరెడ్డి, బి.ఎ., బి.ఎల్.,
ఎం.లక్ష్మయ్య, బి.ఎస్‌సి., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.